


# నిలకడలి

## యం.హరా

"ఏమండోయ్.. అష్టమివస్తోంది" అంటూ కేకలు వేస్తూ, డైనింగ్ ఫ్లోర్‌మీది ఎంగిలి కంచాలుతీస్తూ, తీరిగ్గా వీధిగుమ్మం వంక చూడసాగింది భూదేవమ్మ.

ఫుల్‌హాండ్స్ స్లాక్‌లో తన శరీరాన్ని ముంచుతున్న ఆకాశరావుగారు 'అష్టమా' అంటూ ఆశ్చర్యంగా కంగారుతో ఆందోళన పడ్డారు.

సప్తమి తెల్లవారు ఝామున బండికి వెళ్ళిందిగా... యిక అష్టమి రాకేం చేస్తుంది. అయినా తాను గతవారం హైదరాబాద్ వెళ్లినప్పుడు పెదవి విప్పని అష్టమి యిప్పుడెందుకిలా అర్జంట్‌గా పరిగెత్తుకుంటూ వచ్చింది. అక్కడ ఏమైనా గొడవ జరిగిందా? పెళ్లి జరిగి ఓ కాలండర్ దాటిందిగా... ఏమైనా విశేషమా? ఎంత కీచులాడుకుంటున్నా కాపురం చేస్తున్నారుగా... అని తనలో తాను ఆలోచనలతో కుస్తీ పడుతూ వరండాలోకి వచ్చారాయన.

రిక్షావాడికి డబ్బులిచ్చి, భౌతికంగా అతి తేలిగ్గా వున్న సూట్‌కేస్‌ని మానసికంగా, అతి సునాయాసంగా మోయలేక భారంగా అడుగులు వేస్తూ మౌనంగా యింట్లోకి ప్రవేశించింది అష్టలక్ష్మి.

"అంతా కులాసేనా... ఉత్తరం ముక్కైనా గీయకుండా, కనీసం టెలిఫోన్ కూతైనా లేకుండా, యిలా వూడిపడ్డావేమో... గతవారం హైదరాబాద్ వచ్చినప్పుడు మీనాన్నగారికి ముఖతః చెప్పలేని విశేషమేమైనా వుందా?" అంటూ గుక్కతిప్పుకోకుండా ముసిముసి హాసంతో అష్టమి కడుపుకేసి మాతృప్రేమతో చూడసాగింది భూదేవమ్మ.

"ఈ విశేష విషయంలో మాత్రం తల్లిపోలికలు ఎటువంటి తరుగు లేకుండా తూచినట్లు పిల్లలకు వచ్చాయి" స్వగతంగా అంటూ బూట్లువేసుకో సాగారు ఆకాశరావుగారు.

"మీరు మాత్రం తక్కువ తిన్నారా? అన్ని దిక్కులా గాలించి మీబుద్ధులు పుష్కలంగా వున్న అల్లుళ్ళని కట్నాలవలతో యిట్టే పట్టేశారు" అందావిడ సరసంగానే రుసరుసలాడుతూ.

వంశాభివృద్ధికై అంటే మూగమొలక కోసం ఆవిడని పెళ్ళాడిన ఆయనగారి సంతానం ఎనిమిది మంది ఆడపిల్లలు. పుట్టింటివారి బాధ్యతగా కనీసం ఎనిమిది రెళ్ళ పదహారుపురుళ్ళు పోయాలని అష్టమి పుట్టిన తరువాత

**ఉత్తరం చదవడం పూర్తిచేసిన రావుగారు కెవ్వన కేకేసి రైల్లోపరిగెత్తి హైదరాబాద్ చేరుకున్నారు. అష్టమి పదివేలతో అత్తింటికి చేరలేదనే దుర్వార్త విని కూతురి అదృశ్యానికి కారణం వూహకి అందడంలేదు.**

నీళ్ళోసుకోవడం మానేసింది భూదేవమ్మ. జీతంకన్నా పైఆదాయం ఘనంగా లభించే ఉద్యోగం చేస్తున్న ఆకాశరావుగారు, భారీ ఖర్చుతో ఎనిమిదిసార్లు కన్యాదాన పుణ్యం అవలీలగా సంపాదించారు.

"అమ్మా.. ఎప్పుడు చూసినా పిల్లల ముచ్చటేనా? యిప్పుడు నాలో విశేషం ఏమీలేదు. నేను వొంటరిదాన్నే" అంటూ సీరియస్‌గా చికాకుగా సోఫాలో చతికిల బడింది అష్టమి.

"పండులాంటి బాబుతో ఈరోజు ఉదయమే సప్తమకుమారి అత్తగారింటికి వెళ్లింది. యిప్పటికి పద్నాల్గుపురుళ్ళు పోశాను. నీకడుపున కూడా రెండు కాయలు కాస్తే నాచేతికి తీరిక దొరుకుతుంది" అంటూ వంటింట్లోకి వెళ్ళింది భూదేవమ్మ.

"అల్లుడుగారు రాలేదేం? హైదరాబాద్‌లో అంతాక్షేమమా" అంటూ కూతురి వంక చూస్తూ కుశల ప్రశ్నలు వేయసాగారు రావుగారు.

"ఏంక్షేమం నాన్నా.. ఎప్పుడు చూసినా గడబిడ గందరగోళం. నిరాహార దీక్షశిబిరాలు... వూరేగింపులు. లాఠీచార్జీలు, బంద్‌లు, సిటీవాసులు నిలకడగా వుండడానికి వీలులేకుండా ఏగోడమీద చూసినా చలో గుంటూరు, చలో అనంతపురం, చలో సూర్యాపేట, చలో శ్రీకాకుళం అనే నినాదాల వాల్‌పోస్టర్లు. అందుకే చలో పుట్టిల్లు అంటూ నేనిక్కడికి వచ్చేశాను"

"నువ్వు వచ్చినప్పటినుంచి చూస్తున్నాను. నీధోరణి అతివింతగా వుంది. నువ్వేదో దాస్తున్నావు. అసలేం జరిగిందే" అంటూ కూతురికి కాఫీ గ్లాసు అందించింది భూదేవమ్మ.

"చెప్పమంటావా? నేనిక ఆయనతో కాపురం చేయలేనే" అంటూ గడగడా కాఫీని తాగేసింది అష్టమి.

"శుక్రవారం పూట ఏమిటే ఈఅర్థం పర్థంలేని వాగుడు. అసలేమయిందే" అంటూ రాగాలు తీసిందావిడ.

"పదివేలు తెస్తేగాని బెడ్‌రూం గడపతొక్కద్దని మీఅల్లుడుగారు హుకూం జారిజేశారు. అరుంధతీ, పాంచాలి, సావిత్రి, జానకీ, అహల్యఅనుకుంటూ కొంగుపరుచుకుని వంటింట్లో కొన్నిరోజులు పడుకున్నాను. పుట్టింటికెళ్లి డబ్బుతెమ్మని మా అత్తరాక్షసి నన్ను తిట్టితరిమేసింది. నేనిలా వచ్చేశాను".

"యిదేం చోద్యమే తల్లీ... చివరి పిల్లవి కదాని ఆకాశమంత షామియానా వేసి, భూదేవంత స్టేజికట్టించి గొప్పగా పెళ్లిచేశాం. మీనాన్న అప్పులపాలైన తరువాతే నువ్వు కాపురానికి వెళ్లావు"

"అలకపాన్పుమీద మీరిస్తానన్న పదివేల బాకీయింకా తీర్చలేదుట"

"గత గురువారం హైదరాబాద్ వచ్చినప్పుడు పదివేలు మీ ఆయనకి యిచ్చాను. యిలా పేచీ పెడతారని తెలిస్తే రశీదు అడిగేవాడ్ని" అంటూ మధ్యలో కలుగజేసుకుని అవసరానికి మించి ఆవేశపడ్డారు రావుగారు. "మీకూ రశీదు యిచ్చినాసరే... మీరింకా పదివేలు బాకీవున్నారు"

"ఎలా" రావుగారు ప్రశ్న.

ఆమె చెప్పసాగింది.

అసలేం జరిగిందంటే పెళ్లినాడు అలకపాన్పుమీద పదివేల రొక్కం యిస్తేగాని మంచం దిగనని మారాం చేశాడు రావుగారి అల్లుడు. సమయానికి అప్పుదొరక్క వొక్క సంవత్సరంలోగా సర్దుతానని వాగ్దానం చేశారు రావుగారు.

'అన్నయ్యగారూ... మీరేం అనుకోనంటే నాదోచిరు సలహా. మీకా రిటైర్‌మెంట్ వయయస దగ్గరపడింది. యిక జీతం యివ్వను పొమ్మంటున్నది రాష్ట్రప్రభుత్వం. పింఛను శాంక్షన్ చేస్తా రమ్మంటున్నది సెంట్రల్ గవర్నమెంట్ (ఎ.జి.ఆఫీసు) అన్ని రోజులు మనవికావు. మామూలుగా మామూళ్ళు దండుకోవడానికి వేలులేకుండా అవినీతి నిరోధక శాఖవారు పొంచివున్నారు. అందుకని హైదరాబాద్‌లో మీకున్న అయిదు వందల గజాల స్థలం మా అబ్బాయికి చదివించండి" అంటూ లోపాయికారిగా మాట్లాడింది అష్టమి అత్తగారు.

'చెల్లెలుగారూ... మీరు నమ్మితే నాదో చిన్నవాగ్దానం. మీరు చెప్పిన స్థలం హైదారాబాద్‌కి దూరంగా బెజవాడ (రోడ్డు)కి దగ్గరగా వుంది. మీకా స్థలం ఉపయోగపడదు. మీరంతగా అడుగుతున్నారు కాబట్టి ఈరోజునుంచి సంవత్సరంలోగా నేను మీబాకీ పదివేలు తీర్చలేని పక్షంలో ఆ స్థలాన్ని మీకే చదివించుకుంటాను' అంటూ అందరిముందు దండోరా వేశారు రావుగారు.

మధ్యవర్తులు కలుగజేసుకోవడంవల్ల ఏదో విధంగా అష్టమి కాపురానికి వెళ్ళింది. తిథులు మారుతున్నాయి. పండుగలు వస్తున్నాయి. ప్రతీ పండక్కి అల్లుడు వస్తున్నాడు. పండుగ కానుకల క్రిందమావగారి ఆస్తిని దోచేస్తున్నాడు. యితరత్రావున్న పిల్లల ఖర్చుల వల్ల రావుగారు అల్లుడి పదివేల బాకీ తీర్చలేకపోయారు.

హైదరాబాద్‌లో తనస్థలం గజానికి నలభై పలుకుతోందని ఆనోటా, ఈనోటా విన్నరావుగారు, ఆ

స్థలాన్ని అమ్మేసి గత గురువారమే అల్లుడికి పదివేలు యిచ్చారు. అప్పుడల్లుడు ఎటువంటి పేచీపెట్టలేదు.

ఆయన కనుమరుగైన తరువాత అత్తింటి డబ్బు రుచిమరిగిన దశమగ్రహం (అల్లుడు) అష్టమితో కయ్యానికి దిగాడు.

"నేను అలకపాన్పుపై కూర్చునే సమయానికి మీస్థలం ఖరీదు పదివేలు. అందుకే మీనాన్న పదివేలుగానీ ఆ స్థలంగానీ యిస్తానన్నారు. యిప్పుడా స్థలం ఖరీదు ఇరవైవేలు. కాబట్టి మీనాన్న నాకు యింకా పదివేలు బాకీవున్నాడు".

"పదివేలేగా... ఏదోవిధంగా తెచ్చియిస్తాను. నీకాపురం కుదుటపరుస్తాను" అంటూ పదివేల సంపాదనకై అప్పటికప్పుడే నడుం బిగించారు ఆకాశరావుగారు.

* * *

ఆఫీసులో కూర్చున్న రావుగారు టేబుల్ మీగ ఫైళ్ళని చూస్తూ సుదీర్ఘంగా ఆలోచిస్తున్నారు. త్వరగా కాగల కార్యాలకి అన్నీ సుముహూర్తాలే. అప్పుడే ఆయన గదిలోకి ప్రవేశించిన లౌక్యనాథం అతి రహస్యంగా మంతనాలు చేయసాగాడు. అతనో బ్రోకర్. వంద లోన్ అప్లికేషన్లు మెరకపురం రైతులదగ్గరనుంచి తీసుకువచ్చాడు.




భర్తతో వాదించలేక అత్తగారి పోరుపడలేక పుట్టింటికి వచ్చింది అష్టమి.

"నేనింకా పదివేలు బాకీ వున్నానా? రోజు రోజుకి అల్లుళ్ళు తెలివిమీరు పోతున్నారు" అంటూ ఆవేశంగా ఆయాసపడ్డారు రావుగారు.

"నేనిక ఆయింటికి వెళ్ళనే" అంటూ అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డులా వాగుతూనే వుంది అష్టమి.

"ఛట్... నోర్మూసుకో... లక్షలకి లక్షలు తగలేసి నమ్ముక్కున్న భర్తని కేవలం పదివేల కోసం కాలదన్నుకోవ ం అవివేకం" అంటూ కూతుర్ని వూరడించసాగింది ాదేవమ్మ.

"అయ్యా... రావుగారూ... యివిగో వెయ్యిరూపాయలు. అప్పులు మంజూరు చేయండి" అంటూ గొణిగాడు.

"పదివేలు కావాలి" గట్టిగా అన్నారు రావుగారు.

"పదివేలా? మూడునెలల క్రితం పల్లపుపురం వందరైతులకి లోన్స్ శాంక్షన్ చేయడానికి వెయ్యిరూపాయలు తీసుకున్నారు"

"అప్పుడు ఖర్చు అలాంటిది. మా సప్తమకుమారి రెండో కొడుకు బారసాల ఖర్చు వెయ్యిరూపాయలకి దాటలేదు" "యిప్పుడు... పదివేల భారీఖర్చు..." అంటూ నోటనీళ్ళు నమిలాడు లౌక్యనాథం.

"మా అమ్మగారు చచ్చింది. కర్మకాండల ఖర్చు భారీగా వుంటుంది" విసుగ్గా అన్నారు రావుగారు.

"అయితే వచ్చేనెలలో వస్తాను సార్. మాసికానికి వందకన్నా ఎక్కువ ఖర్చువుండదు."

# ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక అపూర్వ ప్రయోగం రచయి(త)త్రులకు సదవకాశం

✻

ప్రతికథ వెనకా ఒక కథ వుంటుంది. కథ రాయడానికి ఇన్‌స్పిరేషన్ లేదా ఆలోచన ఎక్కడ నుంచి వచ్చింది.? ఎలా వచ్చింది? కథ ఎందుకు రాసినట్టు? ఎటువంటి 'మూడ్'లో రాసినట్టు?

పాఠకులకు కూడా తెలుసుకోవాలని వుంటుంది. రచయి(త)త్రి ఈ కథ వెనక కథ కూడా చెబితే పాఠకులు రచయితకు మరింత దగ్గరై కథమీద ఆసక్తితో చదవడానికి అవకాశం వుంటుంది.


ఇటువంటి ఒక మంచి అవకాశం ఆంధ్రభూమి సచిత్రవారపత్రిక రచయి(త)త్రులకు ఇస్తోంది.

కథతో పాటు రచయి(త)త్రి వేరుగా 'ఈకథ వెనక కథ' (10–15 లైన్లకు మించకుండా) రాసి పంపిస్తూ ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోకూడా జతపరచాలని మనవి. కథతో పాటు ఈ వివరాలు కూడా ప్రచురిస్తాము.

మామూలుగా ఆంధ్రభూమి సచిత్ర వార పత్రికలో పడుతున్న కథలపై పాఠకులు చాలా ఉత్తరాలు రచయిత(త్రి)కి పర్సనల్‌గా రాస్తూ వుంటారు. వాటిని రచయి(త)త్రులకు తిప్పి పంపడం చాలా కష్టంగా వుంటుంది. అందుచేత 'కథవెనక కథ'తో పాటు రచయి(త)త్రి ఫోటో, అడ్రసుకూడా ప్రచురించాలని అనుకుంటున్నాము. (అడ్రసు, ఫోటో ప్రచురణకు ఇష్టం లేకపోతే ఆ విషయం స్పష్టంగా తెలియజెయ్యాలి).

పాఠకులకు రచయి(త)త్రులకు మధ్య చక్కని అవగాహన కలగజేసే ఈ సరికొత్త ప్రయోగాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా రచయిత(త్రు)లకు, పాఠకులకు విజ్ఞప్తి.

మీ ఎడిటర్.



"యు.. గెట్‌అవుట్–" అంటూ గావుకేక వేశారు రావుగారు. లౌక్యనాథం వెళ్లిపోయాడు.

కోపం, బి.పి తగ్గిన తరువాత తాపీగా విచారించి లౌక్యనాథాన్ని మళ్లీ పిలిపించి పదహారువందలకి బేరం సెటిల్‌చేసి లోన్స్ శాంక్షన్ చేశారు రావుగారు తప్పదుమరి!?

* * *

అష్టకష్టాలు పడకుండా అవినీతి ఆసరాతో పదివేలు పోగుచేసి కూతురి చేతుల్లో పోసి 'సుఖంగా బ్రతుకుతల్లీ' అంటూ ఆశీర్వదించారు రావుగారు. తల్లిదండ్రులకి నమస్కరించి హైదరాబాద్ బస్సెక్కింది అష్టమి. ఆమె తల్లిదండ్రులు తనవితీరా సంతోషించారు.

నాలుగు మాసాలు కాలగర్భంలో యిట్టే కలిసిపోయినాయి. అష్టమి దగ్గరనుంచి తప్ప, మిగతా కూతుళ్ళ యోగక్షేమ సమాచారాల ఉత్తరాలు రావుగారికి అందుతూనే వున్నాయి. పుట్టింటికి జాబులు రాయద్దని దశమగ్రహం ఆంక్షవిధించి వుంటాడని భూదేవమ్మ బాధపడింది. ఆవిడకూడా తొందరపడి అష్టమికి ఉత్తరం రాయలేదు.

ఆరోజు రావుగారికి ఓ బేరింగ్ కవర్ అందింది. ఆయన ఆతృతగా ఆఉత్తరాన్ని చదవసాగారు.

మహారాజశ్రీ మావగారికి నమస్కరించి వ్రాయునది. సుమారు అయిదు నెలల్రకితం మీఅమ్మాయి అష్టమి నానీడని వదిలి మీయింటికి చేరింది. ఆమె తిరిగి రాలేదు సరికదా.. మాబాకీ పదివేలు కూడా మాకు చేరలేదు. ఈ బేరింగ్ కవరు అందిన రెండురోజుల్లోగా పదిహేనువేలతో మీఅమ్మాయిని మాయింటికి తోలని పక్షంలో నేను వేరే పెళ్ళి చేసుకుంటాను. గ్రహించగలరు. ఈ క్షణం వరకు మీఅల్లుడు దశమగ్రహం.

ఉత్తరం చదవడం పూర్తిచేసిన రావుగారు కెవ్వున కేకేసి రైల్లో పరిగెత్తి హైదరాబాద్ చేరుకున్నారు. అష్టమి పదివేలతో అత్తింటికి చేరలేదనే దుర్వార్త వినివిని కుమిలి కుమిలి ఏడ్చేశారు. కూతురి అదృశ్యానికి కారణం ఆయన వూహకి అందడంలేదు.

దశమగ్రహం తల్లికూడానోరు కుట్టేసుకోలేదు. ఇరుగింటికీ, పొరుగింటికి వెళ్లి "మాకోడలు పరాయి పురుషుడితో లేచిపోయింది. అది పోతే పోయింది. మాకు రావలసిని పదివేలు లాక్షీల పాలైనాయి. మీఎరుకలో బాగా డబ్బున్న సంబంధం మావాడికి చెప్పండమ్మా" అంటూ అవాకులు చవాకులు ప్రేలసాగింది.

పునఃవివాహం చేసుకోవడానికి సలహాకోసం ప్లీడర్‌ని ఆశ్రయించాడు దశమగ్రహం.

ఆతల్లీ కొడుకుల పోకడలకి వొళ్ళుమండిన రావుగారు కాళ్ళీడ్చుకుంటూ పోలీస్‌స్టేషన్‌కెళ్లి తన గోడు వివరించారు.

"నాలుగునెలల క్రితం హైద్రాబాద్ బస్సెక్కిన అష్టమి అత్తింటికి చేరలేదు. ఆమె డబ్బు పారేసుకుందా? లేక దొంగతనం జరిగిందా? డబ్బులేకుండా అత్తింటికి వెళ్ళలేక ఆమె ఆత్మహత్య చేసుకుందా? లేక ఎవరైనా దారినపోయే దానయ్య ఆమెని రేప్ చేశాడా? మరిన

శరీరాన్ని భర్తకి అర్పించలేక ఆమె ఆత్మహత్య చేసుకుందా? డబ్బుకోసం ఆమెని ఎవరైనా హత్యచేశారా? లేక ఆమెని అత్తింటివారే హత్య చేశారా? హత్య చేస్తే శవం ఎక్కడుంది? అసలు ఆమెకి మాజీ లవర్స్ వున్నారా? ఏది ఏమైనా నాలుగునెలలుగా ఆమెఆచూకి కోసం యిటు పుట్టింటివారూ, అటు అత్తింటివారు ప్రయత్నించలేదు. కారణం అందరికీ తెలిసిన కట్నకానుకల పేచీ. రావుగారు చూడబోతే ఇరవైపైసలు తక్కువ పదిహేడువందల జీతగాడిలా కనబడుతున్నారు. భారీ భారీ కట్నాలిచ్చి ఆయన ఎనిమిది మంది అల్లుళ్లని ఎలా కొనగలిగారు? బ్లాక్ మనీ..."

కళ్ళుమూసుకుని కేసంతా నెమరేస్తూ ఏకపాత్రాభినయనం చేస్తున్న పోలీస్ ఇనస్పెక్టర్ కళ్ళు విప్పాడు. ఎదుటసీట్లో వుండవలసిన ఆకాశరావుగారు లేరు!?

* * *

పోలీసుల బారినుండి బయటపడి యింటికి చేరిన రావుగారికి భూదేవమ్మ ఓకవర్ అందించింది. ఆ ఉత్తరం

చదువుతున్న రావుగారు ఉల్లాసంగా, ఉద్వేగంగా వున్నారు.

నాన్నగారికి నమస్కరించి వ్రాయునది.

నాలుగు నెలల తరువాత నిలకడగా నేనిక్కడ నిల్చున్న తరువాత మీకీ ఉత్తరం రాస్తున్నాను.

నా ఆచూకి కోసం పేపర్, పోలీసుల ద్వారా యింతవరకు ప్రయత్నించనందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. అయినా నావునికి యిటు మీకూ, అటు దశమగ్రహానికి అవసరంలేదు.

బి.ఎస్సి ఫైనలియర్ చదువుతున్న నాకు పెళ్లి చేశారు. ఎమ్మెస్సీ చేసి లెక్చరర్‌గా ఎదగాలనే సర్వసామాన్యమైన కలలుగానే నన్ను దశమగ్రహానికి అంటగట్టారు. గొప్పింటికి వెళ్తే నేను సుఖపడతానని ఆశించారు.

దశమగ్రహం గొప్ప ధనవంతుడైనా నేను సుఖపడలేదు. బి.ఎస్సీని పూర్తి చేస్తానంటే ససేమిరా అంగీకరించక నన్ను బెడ్‌రూంలో బంధించాడు. మీయింటిని దోచుకోవడానికి నన్ను ఎరగా వాడుకుంటున్నాడు.

ఆయనేకాదు. యిలాంటి ప్రబుద్ధులు గురించి మనం రోజూ పేపరులో చదువూతునే వున్నాం. వరకట్నానికి బలైన హత్యలు, ఆత్మహత్యలు నేడు సర్వసామాన్య విషయాలుగా చెలామణీ కావడానికి ప్రయత్నిస్తున్నాయి. ఎందుకిలా జరుగుతోంది.

ఆడపిల్ల పుట్టగానే ఆమెపెళ్ళికోసం బాంక్‌లో డబ్బు జమచేస్తారుగాని ఆపిల్ల ఆర్థికంగా తనకాళ్ళపై తాను నిలబడడానికి అవసరమైన విద్యని చెప్పించరు. తల్లిదండ్రుల నీడలో పెరిగిన యువతి పెళ్లైన తరువాత భర్త అడుగు జాడల్లో నడవక తప్పదు. ఆర్థిక స్వాతంత్ర్యం లేని ఆమెకి తనదనే జీవితం, వ్యక్తిత్వం వుండదు. పరాధీనమైన ఆమె జీవితానికి నిలకడ వుండదు. అందుకే పురుషులు ప్రేటేగిపోతున్నారు.

అల్లుళ్ళ గొంతెమ్మ కోర్కెలు తీర్చగల తండ్రి తన కూతురికి చదువు చెప్పించడానికి వెనుకాడుతాడు. స్త్రీ ఆర్థికంగా ఎదిగినప్పుడే అత్తా భర్తల ఆరడిని తిప్పిగొట్టగలదు. తల్లిదండ్రులు తన చర్యని గర్హించినా తోడుగా వున్న ఉద్యోగంతో నిలకడగా బ్రతకగలదు.

గత సంవత్సరమంతా మానసికంగా నేనెంత తల్లడిల్లానో మీకు చెప్పలేక పోయాను. చెప్పినా ఏదో విధంగా సర్దుకుపోవాలని నన్ను సముదాయించేవారు. మీరిప్పుడు యిచ్చిన పదివేలతో దశమగ్రహం సంతృప్తిపడదు. మళ్ళీ ఏదో వంకపెట్టి డబ్బు అడుగుతాడు. అత్తింటిని, పుట్టింటిని నమ్ముకున్నంత కాలం నేను నిలకడగా వుండలేను.

అందుకే నేనిక్కడ ఉద్యోగం చేస్తున్నాను. మీరిచ్చిన పదివేలతో కొంతమంది స్నేహితుల సహాయంతో ఉద్యోగం సంపాదించుకున్నాను. ప్రవైట్‌గా బి.ఏ కి వెళ్తున్నాను. నేను చదువుతాను. పెద్ద ఉద్యోగం సంపాదిస్తాను. నాదనే జీవితాన్ని ఏర్పర్చుకుంటాను. అత్తింటి, పుట్టింటి దయాదాక్షిణ్యాలపై నేనిక బ్రతకదలచుకోలేదు. సంఘం, వంశం, పరువు వగైరాలు వల్లించి నన్ను మళ్ళీ దశమగ్రహంకాళ్ళపై పడేస్తారనే భయంతో నా ఎడ్రెస్ వ్రాయడంలేదు. యిక వుంటాను.

మీ అమ్మాయి అష్టమి. *

* * *


# రోజంతా తుమ్ముతూ గడపకండి



జలుబు వల్ల ఒక మంచి రోజును పాడవనివ్వకండి. ముక్కు కారడం, ఛాతీలో కఫం మరియు తలభారం. ఇవన్నీ జలుబు లక్షణాలు. మీరు బాధపడుతారు. ఒక మంచి రోజు పాడవుతుంది. మరి అలాంటప్పుడు తెలివైన పని ఎందుకు చేయకూడదు? కోల్డరిన్ వాడి చూడండి. ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన జలుబు బిళ్ల. ఎంతో అనుకూలమైనది. ఎంతో ఉపశమనం ఇస్తుంది.

**జలుబుతో బాధ పడటం ఎందుకూ? కోల్డరిన్ తీసుకోకూడదూ?**




CASBC-111-124 TEL